క్లుప్తంగా

నేడు మార్టూరులో ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం

మార్టూరు: నియోజకవర్గ ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం మార్టూరు విజయలక్ష్మి కళ్యాణ మండపంలో నేటి ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీకి మద్దతుగా నిర్వహించనున్న సమావేశానికి ముఖ్య అతిథులుగా చీరాల శాసన సభ్యుడు, కరణ బలరామకృష్ణమూర్తి, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, టీటీడీ బోర్డు మెంబర్ శిద్దా సుధీర్, వాసవీ సత్రం అధ్యక్షుడు దేవకీ వెంకటేశ్వర్లు, అభ్యర్థి యడం బాలాజీ హాజరవుతారని వారు తెలిపారు. సమావేశానికి స్థానిక కొణిదెన రోడ్డులో గల వ్యవసాయ మార్కెట్ నుంచి ఆర్య వైశ్య సోదరులు ర్యాలీగా బయలుదేరి కళ్యాణ మండపానికి వెళ్లనున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలోని ఆర్యవైశ్య సోదరులు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పిలుపునిచ్చారు.

పోస్టల్ బ్యాలెట్‌కు పోలింగ్ కేంద్రం

పర్చూరు (చినగంజాం): పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు పర్చూరు మండలంలోని నాగులపాలెం ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రంను ఏర్పాటు చేసినట్లు రిటర్నింగ్ అధికారి జీ రవీందర్ తెలిపారు. ఓపీఓలకు మే 5 వ తేదీ ఉదయం 8గంటలు నుండి సాయంత్రం 5 గంటలు వరకు పోలింగ్ జరుగుతుందని, పీఓ, ఏపీఓలకు 6 వ తేదీ ఉదయం 8 గంటలు నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో నియోజకవర్గ పరిధిలో ఓటర్లుగా నమోదైన ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఓపీఓలు 1017 మంది, పీఓ, ఏపీఓలు 387 మంది మొత్తం 1404 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

చీరాల అర్బన్: చీరాల గాంధీనగర్‌లోని ఏపీ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.పద్మావతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడో తరగతిలో 40 సీట్లుకు గాను ఎస్టీలకు 32, ఎస్సీలకు 5, బీసీలకు 2, ఓసీలకు ఒక సీటు కేటాయించినట్లు తెలిపారు. 4వ తరగతి నుంచి 9వ తరగతి వరకు బ్యాక్‌లాగ్ ఖాళీలను ఎస్టీ విద్యార్థినులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినులు ఈనెల 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 94915 11798, 95152 33459 నంబర్లకు సంప్రదించాలన్నారు.

కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే చర్యలు

మేదరమెట్ల: ఈనెల 13వ తేదీన జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి గ్రామాల్లో ఎన్నికల కోడ్ అమలులో ఉందని కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కొరిశపాడు ఎస్సై శివయ్య హెచ్చరించారు. శనివారం కొరిశపాడు మండలంలోని కొరిశపాడు, పమిడిపాడు, రావినూతల గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున కోడ్ ఉల్లంఘనకు పాల్పడవద్దని ఎలాంటి నేరాలకు, సభలు, సమావేశాలు నిర్వహించ వద్దన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి గొడవలకు తావు లేకుండా ఎన్నికలను సజావుగా జరుపుకునేందుకు పోలీసులకు సహకరించాలన్నారు. మైకులు పెట్టుకునేవారు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలని ఎస్ఐ తెలిపారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన..

బల్లికురవ: మే13న జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మండలంలోని 21 గ్రామ పంచాయతీలు, శివారు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను శనివారం సంతమాగులూరు సీఐ ఏ నరసింహారావు శనివారం పరిశీలించారు. సమస్యాత్మక గ్రామాల్లో ఓటర్లతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో బల్లికురవ ఏఎస్సై బాలకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

మాటల్లో కాదు.. చేతల్లో చూపించిన ప్రభుత్వం



చీరాలలో ఎమ్మెల్యే కరణం బలరాంను సత్కరిస్తున్న నాయకులు



వేటపాలెంలో మాట్లాడుతున్న అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

- పలు సంఘాలతో ఆత్మీయ సమావేశం
- ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్, ఎమ్మెల్యే కరణం బలరాం

వేటపాలెం: ఎన్నికల్లో ఓట్లేసి ఆదరిస్తే అన్ని విధాలుగా అండగా నిలబడతానని వైఎస్సార్ సీపీ చీరాల అసెంబీ అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. శనివారం రాత్రి దేశాయిపేట పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటేష్ మాట్లాడుతూ ఐదేళ్ల మంచి పాలన అందించామన్నారు. సీఎం జగన్‌కు పేద, బడుగు, బలహీన వర్గాలు మద్దతిచ్చి గెలిపించాలన్నారు. 2019 నుంచి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి పథకాన్ని సీఎం పక్కాగా అమలు చేశారన్నారు. 2024 జగనన్న మేనిఫెస్టో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అసంబ్లీ అభ్యర్థిగా నాకు, ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌కి రెండు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

– జగనన్న పాలనలో పేదలకు ఆర్థిక భరోసా లభిస్తోందని.. అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీకి మరోసారి ఓటు వేసి ఆశ్వీర్వదించాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. శనివారం స్థానిక పాకనాటి రెడ్డి వీధిలో రెడ్డి సామాజిక వర్గం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కరణం, అభ్యర్థి కరణం వెంకటేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసి ఓటు అడుగుతున్న దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్ అన్నారు. టీడీపీ సూపర్ సిక్స్ పేరుతో కొత్త డ్రామాలు ఫిక్స్ చేసిందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో కంచి సాంబిరెడ్డి, పిన్నపు రెడ్డి శ్రీనివాసరావు, కట్టా జార్జి శ్యామ్యేలు, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు సీతామహలక్ష్మీ, అక్కలి నాగేశ్వరరెడ్డి, జైభరత్ రెడ్డి, రొండా భరత్ రెడ్డి, డాకా రమణారెడ్డి, జిడుగు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

చీరాల టౌన్: చీరాల మున్సిపాలిటీ పరిధిలో ఒకటో వార్డులో కౌన్సిలర్ మొగిలి దీపిక బాబ్జి ఆధ్వర్యంలో గిరిజనులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే కరణం బలరాం పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గం ఇలానే ప్రశాంతంగా కొనసాగాలంటే వెంకటేష్‌కు అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు,పార్టీ అధ్యక్షుడు కొండ్రు బాబ్జి,సెల్ అధ్యక్షుడు నల్లబోతుల రాజ్ కుమార్, రాష్ట్ర ఎరుకల హక్కుల అధ్యక్షుడు నల్లబోతుల ధర్మ, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లీ వైష్ణవి, సేవదళ్ సెక్రటరీ అమర్తపూడి రమాదేవి, మల్లీ రామకృష్ణ, హరీష్, పాలపర్తి నాగేశ్వరరావు, పులి నాగేశ్వరరావు, దేవర వాసు, కంపా జాన్,ప్రభాకర్, ఎలీషా, కిషోర్, అబ్రహం, నాగేశ్వరరావు, ప్రశాంత్, బెజ్జి బాబు, భాస్కరరావు పాల్గొన్నారు.

పొత్తుల మేనిఫెస్టోతో జరిగేది శూన్యం



యడం బాలాజీ ప్రచారానికి భారీగా వచ్చిన జనసందోహం



ప్రచార రథంపై అభివాదం చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ

- మూడు పార్టీల హామీలకు బాధ్యత ఎవరు?
- ఎన్నికల ప్రచారంలో పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ

మార్టూరు: మూడు పార్టీల ఉమ్మడి మేనిఫెస్టోకు బాధ్యత వహించేది ఎవరో చెప్పి ప్రజలను ఓట్లు అడగాలని పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి యడం బాలాజీ ప్రతిపక్ష కూటమిని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి ఆయన మండలంలోని నాగరాజుపల్లి, రాజుపాలెం గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. 2014లో ఇదే మూడు పార్టీలు ప్రజలకు చేసిన వాగ్దానాలు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఏ మొహం పెట్టుకుని ఓటు వేయమని ప్రజలను అడుగుతారని బాలాజీ ఘాటుగా ప్రశ్నించారు. నాడు ప్రజలకు ఇచ్చిన హామీలు రైతు రుణ మాఫీ, డ్వాక్రా రుణ మాఫీ, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన కల్పనగానే మిగిలిన విషయాలు ప్రజలు ఆలోచించాలని బాలాజీ కోరారు. నాటి పాదయాత్రలో ఇచ్చిన హామీలు 99 శాతం నెరవేర్చిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కావాలా ? వాగ్దానాలను మేనిఫెస్టోలకే పరిమితం చేసే కిచిడీ పార్టీ కావాలో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని బాలాజీ అన్నారు. పెన్షన్‌లు నేరుగా ఇంటికే వచ్చే పరిస్థితులను కోర్టు ద్వారా వలంటీర్లను తొలగించి వృద్ధులు, వికలాంగుల ఉసురు పోసుకుంటున్న చంద్రబాబుకు అధికారం అప్పగిస్తే రాష్ట్ర నాశనం అవుతుందని బాలాజీ హెచ్చరించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల ప్రజలు బాలాజీకి డప్పు వాయిద్యాలు, పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాగరాజుపల్లి సర్పంచ్ దాసరి నరేంద్రబాబు, పార్టీ సీనియర్ నాయకులు దాసం హనుమంతరావు, దివ్వె కిషోర్, గల్లా యేసు నందం రమేష్, నాగరాజు, సుబ్బారావు, పోతురాజు, జంద్రజు పల్లి హనుమయ్య, నాగయ్య, పరిషా నాయక్, శ్రీను నాయక్, గోవిందు నాయక్, రాజుపాలెం గ్రామ పార్టీ నాయకులు తిరుపతి, వెంకట విష్ణు, వేల్పుల పోలురాజు, ఆనంగి సత్యనారాయణ, రావిళ్ళ అంజయ్య, జాస్తి ఉమామహేశ్వరరావు, చట్టి వెంకట్రావు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం



వలపర్ల ముస్లిం కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు



కారంచేడు అంబేద్కర్ నగర్‌లో పథకాలను వివరిస్తున్న యడం దీపక్



కడవకుదురులో ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న యడం లక్ష్మి

కారంచేడు: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి పర్చూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీని అఖండ మెజార్టీతో గెలిపిద్దామని వైఎస్సార్ సీపీ నాయకుడు యడం దీపక్ అన్నారు. శనివారం రాత్రి ఆయన మండల కేంద్రం కారంచేడు అంబేద్కర్ నగర్ కాలనీలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి విజయాన్ని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న మాత్రమే పేద ప్రజల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెడతారన్నారు. కార్యక్రమంలో నూతలపాటి జోసేఫ్, బడుగు విజయ్‌కుమార్, నూతలపాటి నాగరాజు, కనికళ్ల రాంబాబు, అన్నవరపు యాకోబు పాల్గొన్నారు.

మార్టూరులో ఊపందుకున్న ఎన్నికల ప్రచారం.

మార్టూరు: వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపు కోసవ శనివారం మండలంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. మార్టూరు రామ్‌నగర్ కాలనీలో మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ జరుగనున్న ఎన్నికలలో పర్చూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా యడం బాలాజీ, ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌లను సీలింగ్ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ తిరిగి విరివిగా ప్రచారం నిర్వహించారు. కార్య క్రమంలో స్థానిక ఎంపీటీసీ నాగండ్ల మరియమ్మ, ఉప సర్పంచి కాకోలు రామారావు, వార్డు మెంబర్ రవితేజ గొట్టిపాటి ఆనంద్, గొట్టిపాటి ప్రేమయ్య, మండల పార్టీ కన్వీనర్ పఠాన్ కాలేషా వలి, రాజా నాయక్, అట్లూరి సుకుందరావు, సులేమాన్, బండి బాబు, చిన వెంకటేశ్వర్లు, కొండ మస్తాన్, కరిముల్లా, చిమ్మిరిబండ శ్రీను, కొమెర సుబ్బయ్య, తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వలపర్ల గ్రామ ముస్లిం కాలనీ వలపర్ల, ద్వారకపాడు గ్రామ పార్టీ నాయకులు శనివారం ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చినగంజాంలో..

చినగంజాం: నియోజకవర్గంలో అభివృద్ధికి బాటలు వేసే యడం బాలాజీని గెలించాలని పర్చూరు నియోజక వర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ సోదరి యడం లక్ష్మి అన్నారు. శనివారం రాత్రి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బాగంగా ఆమె మండలంలోని కడవకుదురు గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాకనాటి వెంకటరామయ్య, కొలసాని ఆదిశేషు, నాగిరెడ్డి వెంకయ్య, సత్యనారాయణ, తమ్మన శ్రీను, గాజుల శ్రీమన్నారాయణ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేనేతలకు మేలు చేసిన ఘనత జగనన్నదే



ఫ్యాన్ గుర్తుపై ఓటేయమని కరపత్రం ఇస్తున్న కరణం గీత, సుధారాణి, శాంతిప్రియ



కరణం వెంకటేష్‌కు ఓటు వేయమని అభ్యర్థిస్తున్న శాంతిప్రియ



ఫ్యాన్ గుర్తుకు ఓటేయమని వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న గీత

- ఎన్నికల ప్రచారంలో కరణం కుటుంబ సభ్యులు

చీరాల టౌన్: రాష్ట్రంలో చేనేతలకు మంచి చేసిన ఏకైక సీఎం జగన్ మోహన్‌రెడ్డినే అని చీరాల వైఎస్సార్ సీపీ అభ్యర్థి వెంకటేష్ సతీమణి కరణం గీత, ఎమ్మెల్యే కరణం బలరాం కుమార్తెలు గోరంట్ల సుధారాణి, శాంతిప్రియలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని దేవాంగపురి గ్రామ పంచాయతీలో కరణం వెంకటేష్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలు, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్లను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని ఓట్లు అభ్యర్థిచారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలుకరిస్తూ గత ఐదేళ్లలో రాష్ట్రంతో పాటుగా చీరాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ప్రస్తుత అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్‌ల సారథ్యంలో చీరాలను సుందరీకరణ చేశారన్నారు. మోడల్ చీరాలగా తీర్చిదిద్ది ప్రజలకు మౌలిక వసతులు కల్పించి సుందరంగా చీరాల నియోజకవర్గాన్ని తీర్చిదిద్దారన్నారు. చేనేతలకు ఎనలేని మేలు చేసి సంక్షోభం నుంచి సంక్షేమం వైపు పరుగులు పెట్టించిన పునర్జీవం పోసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. మగ్గం ఉన్న చేనేత కార్మికుడికి ఏడాదికి రూ.24వేలు అందించి ఆర్థిక చేయూత కల్పించారన్నారు. అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి ఎమ్మెల్యేగా వెంకటేష్‌ను, ఎంపీగా నందిగం సురేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 10వార్డు మున్సిపల్ కౌన్సిలర్, క్లస్టర్ 2 మహిళా విభాగం అధ్యక్షురాలు గోలి స్వాతి, గోలి రవి, రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ, మల్లెల లలిత, కోఆప్షన్ సభ్యులు షేక్ ఫాతిమా, వాసిమళ్ల బ్రదర్స్, రూరల్ మండలం మహిళా అధ్యక్షురాలు ఎస్.వెంకటేశ్వరమ్మ, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాబోయేది మళ్లీ వైఎస్సార్ సీపీనే



హనిమిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన పంగులూరు టీడీపీ యాదవ కాలనీ వాసులు



వైఎస్సార్ సీపీలోకి చేరిన శంకవరప్పాడు నాయకులు



హనిమిరెడ్డికి సంఘీభావం తెలిపిన ట్రక్ అసోసియేషన్ సభ్యులు

జే.పంగులూరు: మండల పరిధిలో పంగులూరు గ్రామంలో టీడీపికి చెందిన 10 యాదవ కుటుంబాలు టీడీపీ వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. వీరు మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు, రేణింగవరం ఉపసర్పంచ్ మూరబోయిన రవి ఆధ్వర్యంలో శనివారం పార్టీలోకి చేరగా, వారికి అద్దంకి పార్టీ కార్యాలయంలో అద్దంకి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పానెం చిన హనిమిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో వైఎస్సార్ సీపీ అభివృద్ధికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. పంగులూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ మెజార్టీ రావాలని పిలుపునిచ్చారు. పార్టీలోకి చేరిన వారిలో మెట్ల సాంబయ్య, కన్నెబోయిన సురేష్, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, డి ఆదినారాయణ, కట్టా నాగేశ్వరావు, మెట్ల శివ, బి అంకమ్మరావు, బి బాలకృష్ణ, డి అనీల్ తదితరులు పార్టీలోకి చేరారు.

శంఖవరప్పాడులో..

అద్దంకి రూరల్: మండలంలోని శంఖవరప్పాడు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు టీడీపీని వీడి శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నాయకులు రాజా, రమణారెడ్డి, కామిరెడ్డి రామాంజిరెడ్డి, ఆధ్వర్యంలో హనిమిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరందరికి హనిమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పట్టణ ట్రక్ అసోసియేషన్ సభ్యులు హనిమిరెడ్డిని పార్టీ కార్యాలయంలో కలిసి సంఘీభావం తెలిపారు.

వైఎస్సార్ సీపీలో చేరిన 40 టీడీపీ కుటుంబాలు



వైఎస్సార్ సీపీ చేరిన మార్టూరు కిషోర్ కాలనీ వాసులు

మార్టూరు: ప్రతిపక్ష తెలుగుదేశం నుంచి వైఎస్సార్ సీపీలో మార్టూరు కిషోర్ కాలనీకి చెందిన 40 కుటుంబాలు చేరాయి. శనివారం చీరాలలోని పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి యడం బాలాజీ కార్యాలయంలో ఆయన సమక్షంలో కిషోర్ కాలనీ వాసులు పార్టీలో చేరారు. వారికి యడం బాలాజీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన కాలనీ వాసులలో భోగిన రాజా, ఆవుల వెంకటేశ్వర్లు, దార్ల బుజ్జి, శాంసన్, సత్యం, అంజయ్య, కోటేశ్వరరావు, ఓంకార్, దార్ల కోటమ్మ తదితరులు ఉన్నారు. మార్టూరు నాయకులు బాబూ నాయక్, రాజా నాయక్, సుగుణ రావు, ఆనంద్, చిమ్మిరిబండ శ్రీను, కొమెరా సుబ్బయ్య, పేరం దానియేలు, ఖాదర్ భాషా, 1, 10వ వార్డు మెంబర్లు మల్లా వెంకటేశ్వర్లు, అంబడిపూడి రవితేజ, ఆవుల శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

హనిమిరెడ్డికి మద్దతుగా ప్రచారం



కొమ్మాలపాడులో ప్రచారం చేస్తున్న ఆదిలక్ష్మి, క్రైపు సుష్మ



కొమ్మాలపాడులో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న సుష్మ



తిమ్మాయపాలెంలో ప్రచారం చేస్తున యువ నాయకుడు త్రివేణ్‌కుమార్‌రెడ్డి

అద్దంకి రూరల్: ప్రజలకు మంచి చేస్తున్న అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని గెలిపించాలని హనిమిరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి, కుటుంబ సభ్యులు సతీమణి క్రైపు కోరారు. శనివారం సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి రెండుసార్లు ఫ్యాన్ గుర్తుకు బటన్ నొక్కి ఎమ్మెల్యేగా హనిమిరెడ్డిని, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని వారు కోరారు. అద్దంకి మండలం గోపాలపురంలో ఆదిలక్ష్మి, తిమ్మాయిపాలెంలో హనిమిరెడ్డి మేనల్లుడు, యువనాయకుడు త్రివేణ్ కుమార్‌రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్లు, వివిధ హోదాలలో ఉన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

ఎస్సీ మాలలందరూ జగన్‌ను గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కట్టా రత్నరాజు

పర్చూరు (చినగంజాం): ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారందరూ సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి వైపే ఉన్నారని అందరూ కలిసి వైఎస్సార్ సీపీ గెలిపించాలని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కట్టా రత్నరాజు పిలుపునిచ్చారు. ఎస్సీలను హోం మంత్రి, డిప్యూటీ సీఎంలను చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహనరెడ్డిది అని అన్నారు. శనివారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆయన దళిత నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ పేరుతో కొందరు నాయకులు మాలలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఎక్కువగా లబ్ధిపొందింది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలేనని ఆయన వివరించారు. విజయవాడ నడిబొడ్డులో దేశం గర్వించేలా 206 అడుగులు ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనం వైఎస్ జగన్‌దని, ఫలితంగా అంబేద్కర్ అభిమానులు, మాలలు ఎంతో గర్వపడుతున్నారన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు కూరాకుల ఇస్సాక్, జూపూడి రోశయ్య, బోగిరి గోపాల్, బిల్లా దావీదు, నూతలపాటి శ్యాంసన్, గోపతోటి కోటేశ్వరరావు, విజయరాజు తదితరులు పాల్గొన్నారు.